వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 19-05-2026

## రామగుండంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ.

- ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్.
- ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే



3



# తెలంగాణలో వ్యూహాత్మకంగా జనసేన అడుగులు

## పార్టీ కీలక బాధ్యతలు తనీష్ చేతికి..

- హై కమాండ్ ఆదేశాలు లేక సైలెంట్ అయిన జనసైనికులకు తీపి కబురు
- తెలంగాణ వ్యాప్తంగా పార్టీ విస్తరణకు అడుగులు
- బిగ్ బాస్ ద్వారా యువత లో మంచి ఫాలోయింగ్ తెచ్చుకున్న తనీష్
- ముక్కుసూటి వ్యక్తిత్వంతో ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు

తెలంగాణ లో జనసేన పార్టీ వేగంగా అడుగులు వేస్తోంది ఈ క్రమంలో పార్టీ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది ఈ క్రమంలోనే పార్టీ లో చురుగ్గా పనిచేస్తున్న సినీ నటుడు తనీష్ కి కొన్ని కీలక బాధ్యతలు అప్పగిం చినట్లు సమాచారం సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తనీష్, బిగ్ బాస్ ద్వారా మంచి అభిమానాన్ని యూత్ లో సంపాదించుకున్నాడు ముక్కు సూటిగా మాట్లాడడం ప్రశ్నించడం రాజీ పడకపోవడం తనీష్ కు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది.





## డస్ట్ కంట్రోల్ మిషన్ ను ఏర్పాటు చేయాలి..

స్విమ్మింగ్ పూల్ ను సందర్శించిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి..

3

## డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

- నాణ్యమైన చీరలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అభినందనీయం
- సిపిఐ ఫ్లోర్ లీడర్, 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య

4



## కందుల సంధ్యారాణి "ఇంధన పొదుపు" దీక్ష

- మోడీ మితవ్యయ దీక్షకు ప్రజా మద్దతు.
- ప్రధాని పిలుపు పొదుపు మంత్రంతో ముందడుగు.
- బస్సులో వెళ్ళి కలెక్టర్‌కు విజ్ఞప్తి పత్రం అందజేత.

4





# తెలంగాణలో వ్యూహాత్మకంగా జనసేన అడుగులు



తెలంగాణ లో జనసేన పార్టీ వేగంగా అడుగులు వేస్తోంది ఈ క్రమంలో పార్టీ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది ఈ క్రమంలోనే పార్టీ లో చురుగ్గా పనిచేస్తున్న సినీ నటుడు తనీష్ కి కొన్ని కీలక బాధ్యతలు అప్పగిం చినట్లు సమాచారం సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తనీష్, బిగ్ బాస్ ద్వారా మంచి అభిమానాన్ని యూత్ లో సంపాదించుకు న్నాడు ముక్కు సూటిగా మాట్లాడడం ప్రశ్నించడం రాజీ పడకపోవడం తనీష్ కు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది.

## పార్టీ కీలక బాధ్యతలు తనీష్ చేతికి..

- పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా , ప్రచారాల్లో ముందడుగు వేస్తూ
- పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలతో ప్రభావితమై
- జనరల్ సెక్రటరీ రామ్ తాళ్లూరి సూచనలను తూచా తప్పకుండా పాటిస్తు
- "ప్రజల కోసం ఏదైనా చేయాలనే ఆలోచనతో జనసేనలోకి వచ్చా" అంటూ వెల్లడి



**డిడి9 వార్త, పొలిటికల్ బ్యూరో,హైదరాబాద్**

తెలంగాణలో జనసేన పార్టీ విస్తరణపై కొత్త చర్చ మొదలైంది. ఇప్పటివరకు కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన పార్టీ, ఇక రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం కావడానికి అడుగులు వేస్తోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. పవన్ కళ్యాణ్‌కు గ్రామీణ స్థాయి నుంచి పట్టణాల వరకు భారీ అభిమాన వర్గం ఉన్నప్పటికీ, సరైన దిశానిర్దేశం లేక పార్టీ ఆశించిన స్థాయిలో బలపడలేకపోయిందనే అభిప్రాయాలు ఉన్నాయి.ఇప్పుడు తెలంగాణలో పార్టీని మరింత చురుకుగా మార్చేందుకు అధిష్టానం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని, అందులో భాగంగా తనీష్‌కు బాధ్యతలు అప్పగించినట్లు జరుగుతున్న ప్రచారం అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. యువతను ఆకర్షించేలా కొత్త నాయకత్వాన్ని ముందుకు తీసుకురావాలని పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది ఈ సందర్భంగా తనీష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌ను కలిసిన తర్వాత సమాజం కోసం పని చేయాలనే ఆలోచన మరింత బలపడిందన్నారు. "27 ఏళ్లుగా అభిమానిగా ఆయన సినిమాలు చూస్తున్నాను. 'వి విల్ వర్క్ టుగెదర్' అన్న మాట జీవితాంతం గుర్తుంటుంది" అని తెలిపారు. చివరగా "కట్టే కాలెంత వరకు కళ్యాణ్ గారితోనే" అంటూ చేసిన వ్యాఖ్య ప్రస్తుతం వైరల్ అవుతోంది.

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి సూచనలను తూచ తప్పకుండా పాటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు








## ఐఎమ్‌డబ్ల్యూఎఫ్ మహాసభలకు బయలు దేరిన ఏఐటీయూసీ ఆర్జీ–1 నాయకులు

- **పూరిలో జరిగే మహాసభల్లో కార్మిక సమస్యలపై కీలక చర్చలు**

**పెద్దపల్లి బ్యూరో, మే 18 (డిడి9 వార్త):** ఒరిస్సాలోని పూరిలో మే 20, 21 తేదీలలో జరగనున్న ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎమ్‌డబ్ల్యూఎఫ్-ఏఐటీయూసీ) మహాసభలకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆర్జీ-1 బ్రాంచి నాయకులు సోమవారం రామగుండం రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరారు.

ఈ సందర్భంగా ఆర్జీ-1 బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ రంగు శ్రీను, సహాయ కార్యదర్శి కామ్రేడ్ మాదన మహేష్, బ్రాంచి కోశాధికారి కామ్రేడ్ ఎస్. వెంకట్ రెడ్డి, నాయకులు రెడ్డి వెంకటస్వామి, ఎ.వి.ఎస్. ప్రకాశ్ మహాసభలకు హాజరుకానున్నారు.

దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు పరిశ్రమల నుంచి ఏఐటీయూసీ ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొంటారని రంగు శ్రీను తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు, కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాలకు రూపకల్పన చేసే అవకాశం ఉందన్నారు. అలాగే కొత్త బొగ్గు గనులను వేలం పాటల ద్వారా ప్రైవేట్ సంస్థలకు అప్పగించకుండా ప్రభుత్వ రంగ సంస్థలకే కేటాయించాలని మహాసభల్లో తీర్మానాలు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

మహాసభలకు బయలుదేరిన నాయకులకు ఆర్జీ-1 బ్రాంచి కమిటీ తరపున ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లాగౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

---

## స్విమ్మింగ్ పూల్ నందు అధునాతన డస్ట్ కంట్రోల్ మిషన్ ను ఏర్పాటు చేయాలి..

- **స్విమ్మింగ్ పూల్ ను సందర్శించిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి..**



**మణుగూరు.మే 18 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కోసం ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ నందు పలుర కాల సదుపాయాలు కల్పించడం ద్వారా ఆరోగ్య పరిస్థితులు మరింత మెరుగు పడటమే కాకుండా యాజమాన్యం పై మరింత విశ్వాసం పెరుగుతుందని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు.

సోమవారం నాడు భద్రాద్రి స్టేడియం ప్రాంగణంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ ను ఆయన సందర్శించారు.

స్విమ్మింగ్ పూల్ కు వచ్చి ఆనందంతో గడుపుతున్న చిన్నారులను, కార్మికులను, మహిళలను ఆయన పలకరించారు. పలు రకాల అవసరాలను ఆయన దృష్టికి తీసుకువచ్చినట్టు ఆయన తెలియచేశారు. కోతుల బెడద నివారణకు ఫెన్సింగ్, చిన్నారులు, మహిళలు సేద తీరేందుకు కూర్చొనే బల్లలు,సరిపడా సేఫ్ గార్డ్స్, శటిల్ కోర్టు వైపు ఉన్న పెద్దగేట్ నుంచి స్విమ్మింగ్ పూల్ వరకు లైటింగ్ ఏర్పాటు, ఫ్లాట్ ఫామ్ వాటర్ లీకేజీ, అధునాతన డస్ట్ కంట్రోల్ మిషన్ లాంటి తదితర అవసరాలను వారంత ప్రస్తావించినట్టు ఆయన తెలియచేశారు. సంక్షేమ అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కార మార్గం కోరతామని ఆయన తెలియచేశారు.

---





## రామగుండంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ

- **ప్రజల ఉపాధి స్థితిగతులపై గణాంక శాఖ సమగ్ర సర్వే**

**పెద్దపల్లి బ్యూరో, మే 18 (డిడి9 వార్త):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేలో భాగంగా రామగుండంలో గణాంక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వే నిర్వహించినట్లు జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కమిషనర్ జె. అరుణశ్రీని ఆమె కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందజేసి సర్వే ప్రాధాన్యతను వివరించారు. జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులను తెలుసుకునేందుకు ఈ సర్వే చేపట్టినట్లు తెలిపారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పట్టణాలు, గ్రామాలను ఎంపిక చేసి ప్రజల ఉపాధి పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరిస్తున్నామని చెప్పారు. మొదట సాధారణ వివరాలను నమోదు చేసి, అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా ఎంపిక చేసిన కుటుంబాలపై మూడు నెలల పాటు ప్రతి నెలా పూర్తి సర్వే నిర్వహించి ప్రత్యేక ట్యాబ్‌లో వివరాలు నమోదు చేస్తామని వివరించారు.

తొలి విడతలో కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల విద్యార్హతలు, చదువు మానేసిన వారు, ఉన్నత విద్య, వృత్తి విద్య కోర్సులు, ఉద్యోగం, స్వయం ఉపాధి వంటి వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రోజువారీ కూలీలైతే వారంలో చేసిన పని, పని గంటలు, పొందిన వేతనం వంటి వివరాలు కూడా సేకరిస్తున్నామని చెప్పారు.

మహిళలు స్వయం ఉపాధి ద్వారా పొందుతున్న ఆదాయం, అలాగే జొమాటో, స్విగ్గి, రాపిడో, ఓలా, ఉబర్ వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో పనిచేస్తున్న గిగ్ మరియు ప్లాట్‌ఫారమ్ వర్కర్ల వివరాలను కూడా నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిదురాల నాగరాజ్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ మహేందర్, బిల్ కలెక్టర్ శ్రావణ్, మెప్మా సెక్షన్ సిబ్బంది అధ్యక్షురాలు పర్స రజిత, ఆర్పీ ఠాకూర్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

---







## తెలంగాణ ఎప్ సెట్ లో కృష్ణవేణి వికాస్ విజయభేరి!!








- **అగ్రికల్చర్, ఫార్మసీ, ఇంజనీరింగ్ విభాగాల్లో విద్యార్థుల ప్రతిభ**

**పెద్దపల్లి బ్యూరో, మే 18 (డిడి9 వార్త):** గోదావరిఖనికి చెందిన కృష్ణవేణి వికాస్ జూనియర్ కాలేజీ విద్యార్థులు తెలంగాణ ఎప్ సెట్ -2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మెరుగైన ర్యాంకులు సాధించారు. విద్యార్థుల విజయాలతో కళాశాల మరోసారి తన ప్రతిష్టను చాటుకుంది.

అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో ఎం. సాత్విక 4585 ర్యాంకు సాధించగా, మేకల అరుణ్ సాయి 18991, మెహక్ ఫాతిమున్నిసా 21396 ర్యాంకు పొందింది. ఇంజనీరింగ్ విభాగంలో మహమ్మద్ అజీజ్ 23183, జి. సాయి హర్షిత్ 23675, సిహెచ్. వర్షిత్ 23900 ర్యాంకులు సాధించి సత్తా చాటారు.

ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల మాట్లాడుతూ... నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన అకాడమిక్ షెడ్యూల్, నిత్యనూతన స్టడీ మెటీరియల్, వారాంతపు పరీక్షలు, ప్రత్యేక శిక్షణ తరగతులే ఈ విజయాలకు ప్రధాన కారణమన్నారు. ఇంటర్మీడియట్ విద్యతో పాటు ప్రారంభం నుంచే ఈఏపీసెట్ కోచింగ్ అందించడం వల్ల విద్యార్థుల్లో పోటీ ధోరణి పెరిగిందని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు గత 13 సంవత్సరాలుగా ఉన్నత స్థాయి విద్య అందిస్తూ కృష్ణవేణి వికాస్ విద్యాసంస్థలు విశ్వసనీయతను నిలబెట్టుకుంటున్నాయని పేర్కొన్నారు.

అధ్యాపకుల సమర్థ బోధన, ప్రత్యేక తరగతులు, సగటు విద్యార్థులపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ ఫలితంగానే రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధ్యమయ్యాయని ప్రిన్సిపల్ ఎం. వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు నాగండ్ల జమున, రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ నర్సింగరావు, ఫిజిక్స్ లెక్చరర్ సనా శ్రీనివాస్, కెమిస్ట్రీ లెక్చరర్ మురళి, మ్యాథ్స్ లెక్చరర్లు సుధాకర్, నరేందర్, బోటనీ లెక్చరర్ అనూష, జువాలజీ లెక్చరర్ స్రవంతి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఎల్బీనగర్‌లో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

- **నాణ్యమైన చీరలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అభినందనీయం**
- **సిపిఐ ఫ్లోర్ లీడర్, 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య**



**పెద్దపల్లి బ్యూరో, మే 18 (డిడి9 వార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రామగుండం 41వ డివిజన్ ఎల్బీనగర్‌లో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ ఫ్లోర్ లీడర్, 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం నాణ్యతతో కూడిన ఇందిరమ్మ చీరలను అందించడం హర్షణీయమన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన కొనసాగిస్తోందని తెలిపారు.డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములై ప్రతి అర్హుడికి పథకాలు చేరేలా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నాయకులు రాణవేణి సుధీర్, పోతరాజు నాగరాజు, మెప్మా ఆర్పీలు స్వర్ణలత, భాగ్య, సరోజనతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# జీడీకే 1అండ్ 3 ఇంక్లైన్‌లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం

- **ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై ఉద్యోగులకు అవగాహన**



**పెద్దపల్లి బ్యూరో, మే 18 (డిడి9 వార్త):**

ఆర్జీ-1 జీఎం డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు జీడీకే 1అండ్ 3 ఇంక్లైన్‌లో "మన సంస్థ - మన గని - మన బాధ్యత" అనే అంశంపై మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మొదటి మరియు రెండవ బదిలీలలో గ్రూప్ ఏజెంట్ ఎల్. రమేష్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా ఏజీఎం (ఐఈడి) ఆంజనేయులు మరియు ఇతర వక్తలు మాట్లాడుతూ... సంస్థ పురోభివృద్ధికి ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. గనిలో పనిచేస్తున్న వివిధ విభాగాల ఉద్యోగులు సమాలోచనలు జరిపి, ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెంపునకు అవసరమైన సూచనలు అమలు చేయాలని కోరారు. సమిష్టి నిర్ణయాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.

మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి గనుల పనితీరు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నెలవారీ లక్ష్యాలు, రవాణా ప్రణాళికలపై వివరించారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్జీ-1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు.

అనంతరం ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీను, ఏజీఎం (ఐఈడి) ఆంజనేయులు, ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, ఏజెంట్ ఎల్. రమేష్, ఎస్వోఎం క్వాలిటీ బ్రహ్మజీ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, గని మేనేజర్ సుదీర్ జక్కుల్‌వార్, ఎస్ఈ సీహెచ్ రాజన్న, ఫిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, సంక్షేమాధికారి నిహాల్ సాయి, కమిటీ సభ్యులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.



# గవర్నర్‌ను కలిసిన గిగ్ & ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ నాయకులు

**జనగామ, మే 18 (డిడి 9 వార్త) బ్యూరో**

గిగ్ వర్కర్స్ బిల్‌పై సంతకానికి BRTU కృతజ్ఞతలు

షేక్ సలావుద్దీన్ ఆధ్వర్యంలో గవర్నర్‌ను కలిసిన యూనియన్ ప్రతినిధులు

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ను తెలంగాణ గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (TGPWU), భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (BRTU), IFAT ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

ఈ సందర్భంగా గవర్నర్ గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ వర్కర్ల పరిస్థితులపై ప్రత్యక్షంగా ఆరా తీశారు. ముఖ్యంగా తక్కువ ఆదాయం, ఉద్యోగ భద్రత లేకపోవడం, ఇన్సూరెన్స్ మరియు సామాజిక భద్రత కొరత, పెరుగుతున్న ఇంధన ధరలు, అగ్రిగేటర్ కంపెనీల విధానాల వల్ల కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నాయకులు గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లారు.

అలాగే రవాణా రంగంలో పనిచేస్తున్న ఆటో, టాక్సీ మరియు ఇతర డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ప్రతినిధులు వివరించారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, CNG, LPG ధరలు, తగ్గుతున్న ఆదాయం, యాప్ ఆధారిత కంపెనీల విధానాలు, సామాజిక భద్రత లేకపోవడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.



గిగ్ వర్కర్లు, రవాణా రంగ కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని గవర్నర్ హామీ ఇచ్చారు. గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ వర్కర్ల సంక్షేమానికి అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చిస్తానని తెలిపారు.

ఈ సమావేశంలో తెలంగాణ గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలావుద్దీన్, భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (BRTU) గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ వర్కర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు అత్తినమోని నాగేష్ కుమార్, BRTU టాక్సీ సెక్టార్ కార్యదర్శి గాజుల పార్టీ నరేష్‌తో పాటు పలువురు గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ వర్కర్లు పాల్గొన్నారు.



# కందుల సంధ్యారాణి "ఇంధన పొదుపు" దీక్ష"

- **మోడీ మితవ్యయ దీక్షకు ప్రజా మద్దతు.**
- **ప్రధాని పిలుపు పొదుపు మంత్రంతో ముందడుగు.**
- **బస్సులో వెళ్ళి కలెక్టర్‌కు విజ్ఞప్తి పత్రం అందజేత.**
- **ప్రభుత్వ పాఠశాల సమస్యలపై కందుల విజ్ఞప్తి.**
- **ప్రజలతో మమేకమై ఇంధన పొదుపు సందేశం.**
- **దేశ అభివృద్ధికి అందరం సహకరిద్దాం.**

**డిడి9వార్త / రామగుండం మే 19:**

దేశ ప్రధాని మోడీ దేశానికి పెద్దన్నగా మారి మితవ్యయ సూచనలు చేస్తూ, ఇంధనాన్ని పొదుపుగా వాడాలని పౌరులను ప్రేరేపించారు. ఆయన సూచనలను ఒక దీక్షలాగా పాటించాలని రామగుండం బిజెపి నేత, తెలంగాణ రాష్ట్ర ఓబిసి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం బస్సులో ప్రయాణించి జిల్లా కలెక్టర్కు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలపై విజ్ఞప్తి పత్రాన్ని అందజేసిన ఆమె, ప్రజలతో కలిసిపోతూ, మోడీ సూచనలను మనవాళ్లందరూ పాటించేలా కృషి చేయాలని సంకల్పించారు. దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే ప్రతి పౌరుడు ఇంధనాన్ని పొదుపుగా వాడాలని, ఖర్చులను తగ్గించాలని ఆమె స్పష్టం చేశారు. మోడీ సూచనలు కేవలం మాటలు కాకుండా, జీవన విధానంలో మార్పు తీసుకురావాలని, ప్రతి కుటుంబం ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నించాలని ఆమె అన్నారు. గోదావరిఖని నుంచి పెద్దపల్లి వరకు బస్సులో ప్రయాణం చేస్తూ, ప్రజలతో మమేకమై, పాఠశాలల్లోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన సంధ్యారాణి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే, దేశ ప్రధాని సూచనలను పాటించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆమె మాటల్లో మోడీ సూచనలు ఒక దీక్షగా మారి, ప్రతి పౌరుడు తన జీవితంలో పొదుపు ఆచరణలో పెట్టాలని, ఇంధన వినియోగాన్ని తగ్గించి దేశానికి తోడ్పడాలని స్పష్టం చేశారు. ఈ సందేశం ప్రజల్లో చైతన్యం కలిగించి, దేశ అభివృద్ధి పథంలో ఒక కొత్త దిశగా మారుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విధంగా, ప్రజా సమస్యలపై విజ్ఞప్తి పత్రం అందజేయడం, మితవ్యయ సూచనలను పాటించమని పిలుపునివ్వడం, ఇంధన పొదుపు దీక్షగా మారాలని ఆకాంక్షించడం ఒకే శక్తివంతమైన సందేశంగా నిలిచాయి. సీనియర్ నాయకులు సులువ లక్ష్మీనారాయణ మరియు మండల అధ్యక్షులు మెరుగు నరేష్ గౌడ్, ఊరగొండ అపర్ణ , బోడకుంట సుభాష్, పాకాల నరసింహారెడ్డి, కోడూరి రమేష్, ఏరుకొండ తిరుపతి, కొమిరే లక్ష్మణ్, గన్న శ్రీనివాస్, కొట్టే నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# 48వ డివిజన్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ

- స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల అందజేత
- కార్యక్రమంలో పాల్గొన్న 48వ డివిజన్ కార్పొరేటర్ రేణుకుంట్ల నిర్మలాదేవి తిరుపతి

**పెద్దపల్లి బ్యూరో, మే 18 (డిడి9 వార్త):**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం రామగుండం 48వ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి సహకారంతో స్వశక్తి పొదుపు మహిళా సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ కార్పొరేటర్ రేణుకుంట్ల నిర్మలాదేవి తిరుపతితో పాటు అంజలి, ఆర్పీలు వనజ, రాజాలక్ష్మి మరియు పొదుపు సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ 48వ డివిజన్ కార్పొరేటర్ రేణుకుంట్ల నిర్మలాదేవి తిరుపతి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



# రామగుండంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ

- ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్.





**డిడి9వార్త / పెద్దపల్లి మే 19:**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సర్వేలో భాగంగా రామగుండంలో గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేను గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు. రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ గారిని తన కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే రామగుండంలో సర్వే చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలను,గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన,అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా గ్రామంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని తెలిపారు.తొలి విడతలో కుటుంబ యజమాని పేరు,సభ్యులు వారి విద్యా అర్హతల గురించి,చదువు మానేసిన,ఉన్నత చదువులు,వృత్తివిద్య కోర్సులు,ఉద్యోగం,స్వయం ఉపాధి,వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో,ఎన్ని గంటలు పని చేశారో,ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలు , మరియు ఆన్లైన్ ఆర్డర్స్ ,ప్లాట్ఫారం వర్కర్స్, గిగ్గు వర్కర్స్ జొమాటో, స్విగ్గి , రాపిడో ,ఓలా , ఉబర్ వంటి ఆన్లైన్ ఆర్డర్స్ లో పనిచేసేటువంటి వ్యక్తుల యొక్క విషయాలను నమోదు చేసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిదురాల నాగరాజ్ , మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ మహేందర్, మున్సిపల్ బిల్ కలెక్టర్ శ్రావణ్ మరియు మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది అధ్యక్షురాలు పర్స రజిత , ఆర్పీ ఠాకూర్ నాగరాణి ,మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులపై అనసర కథనాలు మానుకోవాలి?

- మల్లు నందినితో దిగిన ఫోటోలను ప్రచురించడం దురుద్దేశ చర్య
- పార్టీ ప్రతిష్టను దెబ్బతీయాలని ప్రయత్నించడం అనైతికం
- మీడియా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు
- పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్



**బోనకల్,మే18,(డీడీ9 వార్త):**
మండల పరిధిలో ఇటీవల కొన్ని ఘటనలను ఆధారంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఒక వర్గ మీడియా కావాలనే దుష్ప్రచారం చేస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వర రావు,పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆరోపించారు.స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన పిల్లి రాహుల్‌ను పోలీసులు దొంగతనం కేసులో అనుమానితుడిగా అదుపులోకి తీసుకున్న ఘటనను రాజకీయ రంగు పులుముతూ,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినితో దిగిన ఫోటోలను ప్రచురించడం దురుద్దేశపూర్వక చర్యగా కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయన్నారు.

ఒక వ్యక్తి ప్రజాప్రతినిధులు లేదా నాయకులతో ఫోటోలు దిగినంత మాత్రాన అతనికి జరిగిన ప్రతి ఘటనను రాజకీయంగా ముడిపెట్టడం సరైంది కాదని వారు పేర్కొన్నారు.సామాజిక,రాజకీయ కార్యక్రమాల్లో నాయకులతో వందలాది మంది ఫోటోలు దిగుతారని, వాటిని ఆధారంగా చేసుకుని పార్టీ ప్రతిష్టను దెబ్బతీయాలని ప్రయత్నించడం అనైతికమని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా గోవిందాపురం ఎల్ గ్రామంలో జరిగిన హత్య కేసుకు సంబంధించి ఎలాంటి అధికారిక నిర్ధారణ లేకుండానే కాంగ్రెస్ నాయకుల పేర్లు ప్రచారంలోకి తేవడం బాధ్యతారాహిత్యమని స్థానిక నేతలు అంటున్నారు. పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్న సమయంలో కొన్ని మీడియా సంస్థలు ముందస్తు తీర్పులు ఇవ్వడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు.

ఇటీవల పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని వరుస కథనాలు ప్రచురించడం వెనుక రాజకీయ కోణం ఉందన్నారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన మీడియా,రాజకీయ ప్రేరేపిత కథనాలతో వాతావరణాన్ని కలుషితం చేయడం తగదని సూచించారు.నిజ నిర్ధారణ లేకుండా వ్యక్తులు, రాజకీయ పార్టీల ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వార్తలు ప్రచురించకుండా మీడియా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు,రావినూతల సర్పంచ్ బద్రూ నాయక్, ఎర్రంశెట్టి సుబ్బారావు,కందుల పాపారావు,మరీదు శీను తదితరులు పాల్గొన్నారు.







# నారాయణపురం కమ్యూనిటీ హాల్లో ఘనంగా 99 రోజుల ప్రణాళిక సమీక్ష సమావేశం...

- గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం – ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..
- 27 గ్రామపంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష..

**అశ్వరావుపేట:మే 18 (డిడి 9 వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “99 రోజుల అభివృద్ధి ప్రణాళిక”పై సోమవారం విస్తృత స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మండలంలోని 27 గ్రామపంచాయతీల సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్, ఎంపీడీవో, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు.నూతనంగా ప్రారంభించిన కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు హాజరుకావడంతో సభా ప్రాంగణం సందడిగా మారింది. సమావేశం ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించి అక్కడి సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే గ్రామీణాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళిక ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు, పారిశుద్ధ్యం, సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం, వీధి దీపాలు, పల్లె ప్రకృతి వనాల అభివృద్ధి, వైద్య సేవలు, విద్యా సదుపాయాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్ట

# గ్రామ అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు తగవు

- రెండు సంవత్సరాల కాలంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది
- గనూతన పాలకవర్గం ఏర్పడిన తరువాత కళకళలాడుతున్న వీధిలైట్లు
- వార్డు మెంబర్లు తప్పుడు ఆరోపణలు సరికావు
- మీడియా సమావేశంలో గ్రామ సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు



**బోనకల్,మే18,(డీడీ9 వార్త):**

గ్రామపంచాయతీ పాలకవర్గంపై సర్పంచ్ పై కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్, నాయకులు తప్పుడు ఆరోపణలు అసత్య ప్రచారాలు మానుకోవాలని సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు ఖండించారు.మండల పరిధిలో ఆళ్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో కొత్త పాలకవర్గం ఏర్పడిన దగ్గర నుండి కాంగ్రెస్ పార్టీ చెందిన వ్యక్తులు కొన్ని శక్తులు అడుగడుగునా అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారన్నారు,శనివారం వార్త కథనంలో సోషల్ మీడియాలో వచ్చినటువంటి వార్తలు వాస్తవం కాదని బహిరంగ చర్చకు సిద్ధమని పంచాయతీ నిధులు దుర్వినియోగం లై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.రెండు సంవత్సరాల కాలంలో పాలకవర్గం లేకపోవడంతో గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ బాగాలేదని సర్పంచ్ నాగేశ్వరావు ఖండించారు.గత రెండున్నర సంవత్సరాల కాలంలో పాలకవర్గం లేక అభివృద్ధి కుంటుపడింది డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది పారిశుధ్య పనులు అసలే జరగలేదని మురికి కోపంగా ఉండేది అని వీధి దీపాలు లేక గ్రామం అంధకారంలో ఉండేది చెత్త బండికి డీజిల్ లేక తిప్పే పరిస్థితి కూడా లేదు ఆలాంటి పరిస్థితుల్లో కొత్త పాలకవర్గం ఏర్పడిన తర్వాత గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయడం కోసం 40 బుర్రలు తీసుకువచ్చి డ్రైనేజీ నీరు బయటకు పంపించేటట్లు గ్రామంలో వీధి దీపాలు మంచినీటి సమస్య 95% తీర్చడమైనది అట్లాగే గ్రామంలో ఉన్నటువంటి చేతిపంపు అన్నిటినీ బాగు చేయటం జరిగింది చెత్త బండి కూడా అన్ని వార్డులో తిప్పుతున్నటువంటి పరిస్థితి అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ వ్యక్తులు అసత్య ఆరోపణలు చేస్తూ గ్రామంలోనే అలజల్లు సృష్టించాలని లేని సమస్యలు ఉన్నట్టుగా సోషల్ మీడియాలో పెడుతూ అసత్య ఆరోపణలు చేస్తున్నారనీ వీటన్నిటిని గ్రామ సర్పంచ్ నిరాధారం అని ఖండిస్తున్నామన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు అందుబాటులో ఉంటున్నాడని తెలిపారు.కొందరు కావాలని కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో పెట్టి పంచాయతీ కార్యదర్శిని ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది కార్యదర్శి వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శి ఒక మెమోరాండం కూడా ఇవ్వటం జరిగిందని అదే రోజు పెన్షన్లకు సంబంధించి న ఫోటోలు కూడా తీశారని వారు కావాలని సోషల్ మీడియాలో పెట్టిన అన్ని కూడా అసత్య ఆరోపణలని సర్పంచ్ ఘాటుగా ఖండించినారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండి సైదమ్మ,వార్డు మెబర్లు,అల్లిక కబ్బయ్య, షేక్ రేష్మ,షేక్ చంద్,సాహెబ్ కిరణ్,షేక్ శరిబ్,పూర్ణయ్య,సంగీత,బండి నాగేశవరరావు, పుల్లయ్య పాల్గొన్నారు.

# ఐక్యతే అసలైన ఆదర్శం..

- గాంధీనగర్‌లో బాలవికాస ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామ నిర్మాణ గ్రామసభ




**గోవిందరావుపేట, మే 18(డి డి 9 వార్త )**

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామ పంచాయతీలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామ నిర్మాణంపై విస్తృత గ్రామసభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సుమారు 350 మంది గ్రామ ప్రజలు పాల్గొని గ్రామ భవిష్యత్ రూపకల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా బాలవికాస ఆదర్శ గ్రామ పథకం సీనియర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వసంత మాట్లాడుతూ, “ఆదర్శ గ్రామం అంటే కేవలం రోడ్లు, భవనాలు నిర్మించుకోవడం మాత్రమే కాదు.. గ్రామ ప్రజలంతా క్రమశిక్షణ, ఐక్యత, పరస్పర సహకారం, నియమ నిబంధనలతో ఒకే దారిలో ముందుకు సాగితేనే నిజమైన ఆదర్శ గ్రామం సాధ్యమవుతుంది” అని అన్నారు.అభివృద్ధి గ్రామానికి, ఆదర్శ గ్రామానికి ఉన్న తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించిన ఆమె, డబ్బుతో భౌతిక అభివృద్ధి సాధ్యమైనా.. ప్రజల ఐక్యత, సామాజిక బాధ్యత, గ్రామ వనరుల సమర్థ వినియోగంతోనే ఆదర్శ గ్రామ నిర్మాణం సాధ్యమవుతుందని వివరించారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ ఎనిమిది ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు.గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న మాట్లాడుతూ, బాలవికాస సంస్థ చేపట్టే ప్రతి కార్యక్రమానికి గ్రామపంచాయతీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామ పథకానికి ఎంపిక చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీల ఏర్పాటును స్వాగతిస్తూ, స్వచ్ఛందంగా ముందుకొచ్చిన సభ్యులను అభినందించారు. “అందరం కలిసి మన గ్రామాన్ని మార్చుకుందాం” అంటూ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వల్లపు మహేష్, పంచాయతీ కార్యదర్శి రఘు, వార్డు సభ్యులు మాలోత్ శంకర్, కూరాకుల సురేష్, రామావత్ సంధ్య, తేజావత్ హుని, లిక్కి కుమారస్వామి, లాకావత్ ఈరయ్య, బాలవికాస ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, డెవలప్మెంట్ ఏజెంట్లు కె. వినయ్ కుమార్, శంకర్, గ్రామ పెద్దలు, యువకులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టూ కే మారథాన్ లో...మండల అధికారుల రన్

- ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా టూ కే రన్
- ఉత్సాహంగా పరుగు తీసిన మండల అధికారులు

**చర్ల, మే 18 (డిడి 9 వార్త)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల 99 రోజుల కార్యచరణలో భాగంగా సోమవారం చర్ల మండల కేంద్రంలో మండల పరిషత్, పోలీస్, రెవెన్యూ, విద్యా శాఖ అధికారుల ఆధ్వర్యంలో టూ కే రన్ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు సాగిన ఈ పరుగులో యువత, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కనపర్తి ఈదయ్య మాట్లాడుతూ.. "యువతే దేశానికి ఆదర్శం" అని యువత శారీరక దృఢత్వంతో పాటు సామాజిక చైతన్యం కలిగి ఉండాలని ఆయన అన్నారు. అనంతరం ఎంఈవో పరిటాల వెంకటరమణ మాట్లాడుతూ..యువతను క్రీడల వైపు ప్రోత్సహించడానికి వారిని సామాజిక అభివృద్ధిలో భాగస్వామ్యులను చేయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, పంచాయతీ కార్యదర్శి తోకల సురేష్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.






# ఆన్లైన్లో మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ మెడికల్ షాప్ ల బంద్

- అధికారులకు వినతి పత్రం అందజేసిన మెడికల్ అసోసియేషన్ సభ్యులు..

**బోనకల్,మే18,(డీడీ9 వార్త):**

నేడు దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ నిర్వహిస్తున్న సందర్భంగా బోనకల్ తహసీల్దార్ కి,ఎస్సై పొదిలి వెంకన్న కు మండలబమెడికల్ షాపుల యజమానులు వినతిపత్రం అందజేశారు,ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫార్మసీల అక్రమ నిర్వహణతో పాటు 28.08.2018 నాటి జీఎస్ఆర్ 817(ఈ) నోటిఫికేషన్ ఉపసంహరణ,పెద్ద కార్పొరేట్ల ద్వారా దోపిడీ ధరల నిర్ణయం అక్రమ ఈఫార్మసీల అనియంత్రిత పెరుగుదల మరియు పెద్ద కార్పొరేట్ సంస్థల దోపిడీ ధరల విధానం,స్థిరపడిన ఔషధ పంపిణీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ పరిణామాలు చిన్న మరియు మధ్య తరహా కెమిస్ట్‌ల మనుగడకే కాకుండా,ప్రజారోగ్యానికి కూడా తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తున్నాయన్నారు. ఇదే విషయం పై ఈనెల 20 న దేశ వ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మెడికల్ షాపుల అధ్యక్షులు గమిడి సైదులు,శ్రీ సాయి మెడికల్ స్టోర్స్ రావినూతల, ట్రెజరర్ సుగ్గల వెంకట వీర బ్రహ్మాంజనేయులు,లక్ష్మి వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్ బోనకల్,బోనకల్ మండల యూనిట్ సభ్యులు గమిడి కొండలు శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్ రావినూతల,వెంకటేశ్వర రావు శ్రీ వెంకట సాయి మెడికల్ స్టోర్స్ జానకీపురం,షేక్ ఖాసీం,సుల్తాన్ మెడికల్ స్టోర్స్ బోనకల్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలకు ముప్పు...

- ఇసుక క్వారీల సర్వేలో అధికారుల నిర్లక్ష్యం..
- ఏజెన్సీలో డిసెల్టింగ్ విధానం వెంటనే రద్దు చేయాలి..

**మే18 డిడి 9 వార్త వెంకటాపురం.**

ములుగు జిల్లా కలెక్టర్కు తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూనం రామచంద్రరావు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు ఉపాధి కల్పించే ఇసుక క్వారీలకు నూతనంగా జాయింట్ సర్వే నిర్వహించకపోవడంతో గిరిజనులు ఉపాధి కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నుంచి ఇసుక సొసైటీ సభ్యులు పలుమార్లు మైనింగ్ అధికారులకు వినతి పత్రాలు అందజేసిన అధికారులు సర్వే నిర్వహించకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో డిసిల్టింగ్ పేరుతో పూడికతీత నిర్వహిస్తూ సీతమ్మ ప్రాజెక్టు పరిధిలోని డీసిల్టేషన్ క్వారీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అనుమతులు ఇస్తూ ములుగు జిల్లా గిరిజన సొసైటీలను పక్కనపెట్టి భారీ మొత్తంలో ఇసుక తవ్వకాలకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారీ స్థాయిలో ఇసుక తవ్వకాల వలన గోదావరి నదిలో భూగర్భ జలాలు తగ్గిపోయి బోరుబావులు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందని, దీనివల్ల చుట్టుపక్కల ఆదివాసి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కనే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల ఏజెన్సీలో అమలు చేస్తున్న డిసెల్టింగ్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి గిరిజన సొసైటీలకు నూతనంగా జాయింట్ సర్వే ద్వారా సౌండ్ బేరింగ్ ఏరియాను గుర్తించి ఆదివాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బొగ్గుల సత్యం,కోరుషసౌందర్య, తాటి సామ్రాజ్యం, పోడేం సురేష్, కృష్ణవేణి పాల్గొన్నారు.

## "తెలంగాణలో చట్టం అందరికీ ఒక్కటేనా?.. లేక పవర్ ఉన్నవారికే ప్రత్యేకమా?"

తెలంగాణలో ఇప్పుడు ప్రజలు గమనిస్తున్న ఒక భయంకరమైన నిజం ఏమిటంటే — ఈ రాష్ట్రంలో న్యాయం కూడా మనిషి బ్యాక్‌గ్రౌండ్ చూసి పరిగెడుతోందా అనే అనుమానం రోజు రోజుకీ పెరుగుతోంది. ఒక వీఐపీ కుటుంబానికి చెందిన వ్యక్తిపై ఆరోపణ వస్తే రాజకీయ పార్టీలు ఒక్కసారిగా రోడ్లెక్కుతాయి, సోషల్ మీడియాలో పోస్టుల వరద మొదలవుతుంది, "అరెస్ట్ చేయాలి", "చట్టం ముందు అందరూ సమానం" అంటూ మైకులు పగిలేలా ప్రసంగాలు చేస్తారు. కానీ అదే సమయంలో పల్లెటూర్లలో, ప్రభుత్వ హాస్టళ్లలో, ఇంటర్ కాలేజీల్లో, బడుగు బలహీన కుటుంబాల ఆడబిడ్డలపై జరుగుతున్న దారుణాల దగ్గరికి వచ్చేసరికి ఈ గొంతులన్నీ ఒక్కసారిగా మూగబోతాయి. ఎందుకు? వీఐపీ పిల్లలకే ఈ రాష్ట్రంలో విలువ ఉందా? సామాన్య ఆడబిడ్డల కన్నీళ్లు కన్నీళ్లు కావా? తెలంగాణలో ప్రతిరోజూ ఎన్నో మైనర్ బాలికల జీవితాలు చీకట్లో కలిసిపోతున్నాయని గ్రామాలు చెబుతున్నాయి, తల్లిదండ్రులు చెబుతున్నారు, కానీ అధికార యంత్రాంగం మాత్రం చాలా సందర్భాల్లో రాజకీయ ఒత్తిళ్లకు తల వంచుతోందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కొన్ని కేసులు పోలీస్ స్టేషన్ గడప దాటక ముందే సెటిల్ అవుతున్నాయనే ఆరోపణలు ప్రజల్లో తీవ్ర ఆగ్రహం రేపుతున్నాయి. "ఇది బయటకు రాకూడదు", "పార్టీ పేరు చెడిపోతుంది", "లీడర్ ఇమేజ్ దెబ్బతింటుంది" అంటూ బాధిత కుటుంబాల నోళ్లు మూయించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే మాటలు తెలంగాణ గ్రామాల్లో ఓపెన్ సీక్రెట్‌లా మారిపోయాయి. మరి ఈ పరిస్థితిని చూసి ప్రజలు ఒక ప్రశ్న అడగక తప్పడం లేదు — ఈ రాష్ట్రంలో రాజ్యాంగం పెద్దదా? లేక రాజకీయ నాయకుల ఫోన్ కాల్ పెద్దదా? ఒక పేద కుటుంబానికి చెందిన అమ్మాయి న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కి వెళ్లాలంటే ముందు నేరస్తుడి భయం కాదు, రాజకీయ నాయకుల భయం వేస్తోంది అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలి. కేసు పెట్టితే బెదిరింపులు, వెనక్కి తీసుకోకపోతే దాడులు, ఒత్తిళ్లు — ఇవి ప్రజాస్వామ్యంలో జరుగుతున్నాయా లేక అధికార మదంతో నడిచే వ్యవస్థలో జరుగుతున్నాయా? తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రత గురించి సభల్లో గొప్పలు చెప్పుకోవచ్చు, మంత్రులు ప్రెస్‌మీట్లలో హామీలు ఇవ్వచ్చు, కానీ ఒక సామాన్య ఆడబిడ్డకు భయం లేకుండా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే ధైర్యం లేకపోతే ఆ పాలన అంతా ప్రచారానికే పరిమితమైందనే భావన ప్రజల్లో బలపడుతోంది. ముఖ్యమంత్రి గారూ, మంత్రులు గారూ... నిజంగా మహిళల భద్రతపై చిత్తశుద్ధి ఉంటే వీఐపీ కేసుల దగ్గర మాత్రమే వేగం చూపించకండి, పల్లెల్లో అణగారిపోయే పేద ఆడబిడ్డల జీవితాల దగ్గర కూడా అదే వేగం చూపించండి. రాజకీయ నేతల జోక్యం లేకుండా కేసులు నమోదు అయ్యే పరిస్థితి తీసుకురండి. బాధిత కుటుంబాలు న్యాయం అడిగితే భయపడకుండా ఉండే రాష్ట్రాన్ని నిర్మించండి. లేకపోతే "బంగారు తెలంగాణ" అనే మాట పోస్టర్లలో మాత్రమే మిగిలిపోతుంది కానీ ప్రజల గుండెల్లో కాదు. ఎందుకంటే ఈ రాష్ట్రంలో ఒక ఆడబిడ్డకు న్యాయం దొరకడం ఆమె బాధపై కాదు, ఆమె వెనుక ఎంత పవర్ ఉందన్నదానిపై ఆధారపడుతోందనే భావన ప్రమాదకర స్థాయికి చేరుకుంటోంది. ప్రజలు ఇప్పుడు చూస్తున్నారు... మాట్లాడుతున్నారు... పోల్చుకుంటున్నారు కూడా. వీఐపీ కేసుల్లో కనిపించే ఆగ్రహం, సామాన్యుల కేసుల్లో ఎందుకు కనిపించడంలేదని ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది సోషల్ మీడియా కాదు... తెలంగాణ ప్రభుత్వం. ఎందుకంటే ఒక రాష్ట్ర అసలు పరువు అక్కడి మంత్రుల కాన్వాయ్‌లతో కాదు, అక్కడి ఆడబిడ్డ ఎంత భద్రంగా ఉందో దానితో నిర్ణయించబడుతుంది.

# పంట రవాణాకు రోడ్లు లేక రైతుల ఇబ్బందులు..

- **సర్వే రాళ్లు ఏర్పాటు చేసి రోడ్లు వెడల్పు చేయాలని రైతుల పిలుపు..**
- **రైతులకు న్యాయం చేయాలని వీఆర్కేపురం సర్పంచ్ డిమాండ్..**

**మే18 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని పంటచేలాలోకి వెళ్లే ప్రధాన రహదారులను తక్షణమే నిర్మించాలని విఆర్కే పురం సర్పంచ్ డి .రమ్య ఆధ్వర్యంలో రైతులు మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు వెంకటాపురం తహసిల్దార్ వేణుగోపాల్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విబిఎస్ అధ్యక్షులు ధర దామోదర్ మరియు అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ.. వి.ఆర్కె పురం నుండి గోదావరి, బూర్గుడెం ప్రాంతాలకు సంబంధించిన రహదారుల నిర్మాణం కోసం గతంలో ఎంపీడీవో గారికి ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ కింద మెమొరండం అందజేసినట్లు తెలిపారు. ఈజీఎస్ గ్రాండ్ ద్వారా మంజూరైన రహదారుల్లో వి ఆర్ కె పురం శివారులోని జలిగంపల కళాధర్ చేను దగ్గర నుండి 37 మీదుగా గోదావరి రామయ్య చేను వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల రోడ్డు, మర్రిగూడెం జెడ్ నరసయ్య పంట చేను నుండి బూరుగూడెం జెడ్ నడిచేటి గూడెం మీదుగా పాలెం వాగు వరకు సుమారు ఐదు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. అదేవిధంగా చల్లూరి నాగమ్మ పంట చేను నుండి వాదం నరసింహ రావు పంట చేనుపాలెం రోడ్డు వరకు ఉన్న పాత రెవెన్యూ లింకు రోడ్లను పునరుద్ధించాలని విజ్ఞప్తి చేశారు. 1953లో గోదావరి వరదలకు ముందు ఉన్న రెవెన్యూ రికార్డుల ప్రకారం రోడ్లను గుర్తించి, సర్వే నిర్వహించి, సర్వే రాళ్లు ఏర్పాటు చేసి రైతులకు ఉపయోగపడేలా రోడ్లు వెడల్పు చేయాలని కోరారు.



వెంటనే స్పందించిన తహసిల్దార్ వేణుగోపాల్ ఇది వి.ఆర్ కె.పురం, ఉప్పేడు వీరాపురం, మరియు పాతరాపురం గ్రామపంచాయతీలకు చెందిన వందలాది మంది రైతులకు ఉపయోగపడే సమస్య అని పేర్కొంటూ, సంబంధిత మండల సర్వేయర్ ను పిలిపించి తక్షణమే సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ కె పురం ఉపసర్పంచ్ పూనంరాజేశ్వరి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్ పాల్గొన్నారు.



# పెళ్లి రోజున మహోన్నత నిర్ణయం

- **మరణానంతరం నేత్ర, అవయవ దానానికి దంపతుల అంగీకారం**
- **సమాజానికి ఆదర్శంగా నిలిచిన పద్మావతి కాలనీ ఉపాధ్యాయ దంపతులు**

**పెద్దపల్లి బ్యూరో, మే 14 (డిడి9 వార్త):**

పెళ్లి రోజు వేడుకలను కేవలం ఆనందాలకు మాత్రమే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా జరుపుకోవాలని సంకల్పించిన ఉపాధ్యాయ దంపతులు స్ఫూర్తిదాయక నిర్ణయం తీసుకున్నారు. గోదావరిఖని పద్మావతి కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దాసరి రఘుగౌడ్ - స్వర్ణలత దంపతులు తమ మరణానంతరం నేత్రాలు, అవయవాలు దానం చేస్తామని ప్రకటించి పలువురి ప్రశంసలు అందుకున్నారు.

సోమవారం రాత్రి వారి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో నేత్ర, అవయవ దానానికి సంబంధించిన అంగీకార పత్రాలపై సంతకాలు చేసి సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసుకు అందజేశారు. అనంతరం దంపతులను శాలువాతో సత్కరించి అభినందన పత్రం అందించారు.

ఈ సందర్భంగా సదాశివ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ... "మరణానంతరం కూడా పలువురికి కొత్త జీవితం అందించాలనే ఆలోచన గొప్ప మానవతా దృక్పథానికి నిదర్శనం. ఇలాంటి నిర్ణయాలు మరెందరికో ప్రేరణగా నిలుస్తాయి" అని అన్నారు.

సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు, జిల్లా గౌరవ సలహాదారు తడబోయిన రాములు మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తిలోనే కాకుండా సామాజిక సేవలోనూ ముందుండే రఘుగౌడ్ దంపతులు తమ పెళ్లి రోజున అవయవ దానం ప్రకటించడం అభినందనీయమన్నారు. సమాజ హితం కోసం ముందుకు వచ్చే ఇలాంటి కుటుంబాలు యువతకు ఆదర్శమని కొనియాడారు.

కార్యక్రమంలో దంపతుల కుమారుడు సాయి నవనీత్, కుమార్తె హర్షిక, మామయ్య మోత్కూరి రాజేందర్, పద్మావతి కాలనీ అధ్యక్షులు డాక్టర్ రవికుమార్ నాగండ్ల, జనరల్ సెక్రెటరీ రాచర్ల శ్రీనివాస్, కోశాధికారి పెరటి రవీందర్ రెడ్డి, పెరటి ప్రభాకర్ రెడ్డి, ధీటీ శ్రీనివాస్, చిదురాల రాజిరెడ్డి, పిట్ట లక్ష్మీ నరసయ్య, ఏఎస్ఐ కుమార్, కొవ్వూరి వెంకట్రాజం, సేనం కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







# పీ ఓ సారు...గిరిజనుల అర్జీలు పరిష్కరించండి

- 10 ఏండ్లుగా పెండింగ్‌లో గిరిజనుల వినతులు
- ఐటీడీఏ గ్రీవెన్స్ డేలో ఆదివాసీల ఆవేదన
- కొత్త పీ ఓపై ఆశలు పెట్టుకున్న గిరిజనులు
- "మా సమస్యలు చెత్తబుట్టలో వేసారు" అంటూ ఆగ్రహం
- కరెంట్ లేక పంటలు ఎండిపోతున్నాయని రైతుల వేదన
- రోడ్లు లేక అడవి మార్గాల్లో ప్రయాణం చేస్తున్న గ్రామాలు
- చదువుకున్న గిరిజన యువతకు ఉద్యోగాలు లేవని వినతి
- గ్రామాలకే వచ్చి సమస్యలు పరిష్కరిస్తానన్న పీ ఓ లెనిన్ వాత్సవ్
- "అధైర్యపడొద్దు... మీ గ్రామాలకే వస్తాను" అని హామీ

**ఏటూరునాగారం క్రైమ్ , మే 18 (డీడీ9 వార్త):**

"పీ ఓ సారు... మా అర్జీలు పరిష్కరించే విధంగా చూడండి... 10 ఏండ్లుగా గిరిజనుల సమస్యలు అలాగే ఉన్నాయి..." అంటూ ఆదివాసీలు ఐటీడీఏ గ్రీవెన్స్ డేలో తమ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ప్రాజెక్టు అధికారి లెనిన్ వాత్సవ్ ఐఏఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి గ్రీవెన్స్ డేకు జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు, రైతులు హాజరయ్యారు.

పలువురు గిరిజనులు తమ గ్రామాల్లో ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేదని, బోర్లు లేక పంటలు ఎండిపోతున్నాయని, రోడ్లు లేక అడవి మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తోందని వాపోయారు. ఉపాధి అవకాశాలు లేక యువత తీవ్ర ఇబ్బందులు పడుతోందని, ఉన్నత చదువులు పూర్తి చేసినా ఉద్యోగాలు రావడం లేదని యువకులు అర్జీలు సమర్పించారు. వర్షాలపై ఆధారపడి సాగు చేస్తున్నామని, నీటి వసతులు లేక పంటలు నష్టపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రీవెన్స్ డే సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ "సారూ... మీపైనే మా ఆశలు ఉన్నాయి. గత పదేళ్లుగా మేము ఇచ్చిన అర్జీలను అధికారులు పట్టించుకోలేదు. చెత్తబుట్టలో వేసినట్లే వ్యవహరించారు. ఇప్పుడు మీరు కొత్తగా వచ్చారని తెలిసి మా సమస్యలు చెప్పడానికి వచ్చాం" అని పేర్కొన్నారు.

దీనిపై స్పందించిన ప్రాజెక్టు అధికారి లెనిన్ వాత్సవ్ మాట్లాడుతూ గిరిజనులు అధైర్యపడవద్దని, ఇకపై సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా గ్రామాలకే వస్తానని హామీ ఇచ్చారు. "మీ గ్రామాల్లోనే సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కార చర్యలు తీసుకుంటాం" అని చెప్పడంతో గిరిజనుల ముఖాల్లో ఆశాభావం కనిపించింది.

అయితే కొంతమంది గిరిజన నాయకులు అధికారుల పనితీరు పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇక్కడ చాలామంది అధికారులు సంవత్సరాలుగా ట్రాన్స్ఫర్లు కాకుండా ఇక్కడే ఉంటున్నారు. మేము ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా పట్టించుకోలేదు. ప్రజలను నమ్మక ద్రోహం చేశారు" అంటూ పీఓ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్రీవెన్స్ డేలో గిరిజనులు బహిరంగంగా అధికారులపై ఆరోపణలు చేయడంతో వివిధ శాఖల అధికారుల్లో ఆందోళన నెలకొంది. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ, విద్యార్థి సంఘం, ఆదివాసి యువసేన, మహిళా సంఘం, ఆదివాసి విద్యార్థి ఫెడరేషన్, ఉద్యోగుల సంక్షేమ పరిషత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వాత్సవ్ ఐఏఎస్‌ను గిరిజన సంఘాల నాయకులు శాలువాలతో సన్మానించారు. ఐటీడీఏ కార్యాలయం పండుగ వాతావరణాన్ని తలపించింది. కార్యక్రమంలో ఏపీఓ రామారావు, ఇంజనీరింగ్, ట్రైబల్ వెల్ఫేర్, పీఆర్, విద్యాశాఖ అధికారులు, ఏటిడిఓ, డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతికుమార్, ఎస్‌డీసీ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అధ్వాన్నంగా మారిన వన్ ఇంక్లైన్ అండర్ రైల్వే బ్రిడ్జి రోడ్డు

- రోడ్డు పై నీటి నిల్వలు, చెత్త కుప్పలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**పెద్దపల్లి బ్యూరో, మే 18 (డిడి9 వార్త):**

సింగరేణి ఆర్జీ-1 ఏరియా లోని జీడీకే వన్ ఇంక్లైన్ అండర్ రైల్వే బ్రిడ్జి రోడ్డు అధ్వాన్నంగా మారిందని, రోడ్డు పై పారుతున్న నీటిని అరికట్టడంతో పాటు చెత్త కుప్పలను వెంటనే తొలగించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు పక్కనే చెత్త కుప్పలు పేరుకుపోవడం వల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా యైటింక్లైన్ కాలనీకి వెళ్లే త్రాగునీటి పైప్‌లైన్ లీకేజీ కారణంగా గ్యాలన్ల కొద్దీ నీరు వృథాగా పారుతూ రోడ్డు పై నిల్వ ఉండటంతో రహదారి పూర్తిగా బురదమయంగా మారిందని పేర్కొన్నారు.ఈ రహదారి మీదుగా నిత్యం విధులకు వెళ్లే కార్మికులు, ఉద్యోగులతో పాటు జనగామ, సుందిళ్ల, ముస్త్యాల ప్రాంతాల ప్రజలు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లలో ప్రయాణించే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చెత్త కుప్పల నుంచి వచ్చే దుర్వాసనతో పాటు రోడ్డు పై నిల్వ ఉన్న బురద నీరు ప్రయాణికులపై చిందుతూ ఇబ్బందులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రోడ్డు పక్కన చెత్త కుప్పలు తొలగించడంతో పాటు రోడ్డు పై నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని మరియు ఆర్జీ-1 అధికారులను తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.



# ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన సందేశం

**డిడి9వార్త / రామగుండం మే 18:**



ప్రస్తుతం జీవనశైలి మార్పులు, ఒత్తిడి, తగిన వ్యాయామం లేకపోవడం, అధిక ఉప్పు ఆహారం తీసుకోవడం వలన హైపర్‌టెన్షన్ (అధిక రక్తపోటు) సమస్య వేగంగా పెరుగుతోంది. ఇది గుండెపోటు, పక్షవాతం, కిడ్నీ వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.హైపర్‌టెన్షన్‌కు చాలా సందర్భాల్లో ఎలాంటి లక్షణాలు కనిపించకపోవచ్చు.అందుకే దీనిని "నిశ్శబ్ద హంతకుడు" అని పిలుస్తారు. ప్రతి ఒక్కరూ 30 సంవత్సరాల వయస్సు దాటిన తరువాత క్రమం తప్పకుండా రక్తపోటు పరీక్ష చేయించుకోవడం ఎంతో అవసరం.

**హైపర్‌టెన్షన్ నివారణకు పాటించాల్సిన సూచనలు:**

- ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి
- ఉప్పు, నూనె, జంక్ ఫుడ్ తగ్గించాలి
- పండ్లు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి
- ధూమపానం, మద్యపానం పూర్తిగా మానుకోవాలి
- మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి
- బీపీ ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు మందులు క్రమం తప్పకుండా వాడాలి
- తరచుగా బీపీ పరీక్ష చేయించుకోవాలి

**"ఉప్పు తగ్గిద్దాం – బీపీ నియంత్రిద్దాం"**

"మీ రక్తపోటు తెలుసుకోండి - మీ గుండెను కాపాడుకోండి"

ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి సమీప ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా బీపీ పరీక్షలు చేయించుకోవాలని కోరుతున్నాము.అదేవిధంగా

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాది కారి ఆదేశాల మేరకు. భారత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పాటించవలసిన ఆరోగ్య పరిశీలన దినములను మన జిల్లాలో మే 17వ తేదీన ప్రపంచ రక్తపోటు దినోత్సవం ను జరుపుకుంటున్నాము. ఈ సంవత్సరము థీమ్: కలిసికట్టుగా అధిక రక్తపోటును నియంత్రించండి: మీ రక్తపోటును క్రమం తప్పకుండా పరీక్షించుకోండి , ఆ తర్వాతి రోజులలో ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని జిల్లా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు (సి హెచ్ సి లు), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్ లు), ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు (హెచ్ డబ్ల్యూ సి లు) మరియు అన్ని ఇతర ఆరోగ్య కేంద్రాలలో తప్పనిసరిగా పాటించేలా చూడాలని కోరడమైనది. ఈ పరిశీలన దినాలను సామాజిక సమీకరణ, సమాచార మరియు ప్రసార విద్య (ఐ ఈ సి ) కార్యక్రమాలు, అవగాహన కల్పన, మరియు రక్తపోటు, మధుమేహం, మరియు క్యాన్సర్ (ఎన్ సి డి ) స్క్రీనింగ్ కార్యక్రమాలు చేపట్టాలని కోరుకుంటున్నాము. చేసిన ప్రతి కార్యక్రమంను ఫొటోస్, న్యూస్ పేపర్ క్లిప్పింగ్స్ ఏ ఏ ఎం,యాప్లో అప్లోడ్ చెయ్యాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ సి డి డాక్టర్ రాజమౌళి, డాక్టర్ కృప భాయ్, ఆర్ ఏం ఓడాక్టర్ రాజు ఐసీ ఆర్ ఏం ఓ, లక్ష్మి మెడికల్ ఆఫీసర్, డాక్టర్ మణికశ్వర్ రెడ్డి,అసిస్టెంట్ తిరుపతి, యూపీహెచ్ సిఓ, అనిత, ఏ ఎన్ ఏం లు, స్వప్న పద్మ, ఆశస్, ఎన్ సి డి, కౌన్సిలర్ రజిత, మరియు స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

# అధికారులపై జి ఏం లలిత్ కుమార్ సీరియస్ యాక్షన్.

**డిడి9వార్త / రామగుండం మే 19:**

రామగుండం 1ఇంక్లైన్ లో మొన్న రాత్రి షిఫ్ట్ లో జరిగిన ఘటన ఇద్దరు అధికారుల మధ్య జరిగిన గొడవ పెద్ద ఎత్తున దుమరాం లేపడం చర్చనీయం శాంగ మారింది దీనిని సీరియస్ గ తీసుకున్న జి ఏం లలిత్ కుమార్ విచారణ చేసిన తరువాత అందులో మొదటగా గొడవకు దారితీసిన అధికారిని జి ఏం, కార్యాలయంలో అప్పగించాలని గని అధికారులకీ ఆదేశాలు జారీ చేయడం చే ర్చా నీ యం శం అయ్యింది ఇందులో భాగంగా పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఉన్నాతధికారులకి పంపించి క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడానికి జి ఏం, లలిత్ కుమార్ సిద్ధంగా ఉన్నారు.

